# నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 5 | పేజీలు: 5 | వెల: రూ.4/- | ఆదివారం 24 ఆగస్టు 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## ఎలక్ట్రిక్ వాహనాలకు టోల్ మినహాయింపు

### మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

ముంబై, ఆగస్టు 23 (నమస్తే ఉదయం) మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని ఎలక్ట్రిక్ వాహనాలకు టోల్‌ప్లాజాలలో టోల్ మినహాయింపు కల్పిస్తున్నట్లు ప్రకటన చేసింది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో కాలుష్యం తగ్గించడంతో పాటు ఎలక్ట్రిక్ వాహనాల కొనగోలును ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలుస్తోంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దేశంలో పెరుగుతన్న కాలుష్యం దృష్ట్యా మహారాష్ట్ర ప్రభుత్వం కాలుష్యం తగ్గించే దిశగా చర్యలు మొదలుపెట్టింది.



## కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపాలి

### కిషన్ రెడ్డి డిమాండ్

- కాళేశ్వరంపై కమిషన్ నివేదిక ప్రకారం సీబీఐ విచారణ జరపాలన్న కిషన్ రెడ్డి
- హైదరాబాద్‌లో 4 లక్షల బోగస్ ఓట్లు ఉన్నాయని ఆరోపణ
- రాష్ట్రానికి మరో 50 వేల టన్నుల యూరియా సరఫరాకు హామీ

హైదరాబాద్, ఆగస్టు 23 (నమస్తే ఉదయం)

కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక ప్రకారం సీబీఐ విచారణ జరిపించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ నివేదికపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూస్తామని ..మిగతా 2లో

## ఎట్టకేలకు పంచాయతీ ఎన్నికలకు

# గ్రీన్ సిగ్నల్!

### బీసీలకు పార్టీ పరంగా 42 శాతం సీట్లు

### సర్పంచ్ ఎన్నికలపై రేవంత్ సర్కార్ కీలక ప్రకటన



హైదరాబాద్, ఆగస్టు 23 (నమస్తే ఉదయం)

తెలంగాణలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, కాంగ్రెస్ పార్టీ ఒక కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీ పరంగానే వెనుకబడిన తరగతుల (బీసీ) వారికి 42% రిజర్వేషన్లు కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశంలో నిర్ణయించారు.

హైకోర్టు ఆదేశాల ప్రకారం సెప్టెంబర్ 30లోగా స్థానిక ఎన్నికలు నిర్వహించాల్సిన నేపథ్యంలో ఈ నిర్ణయం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

రిజర్వేషన్ల సమస్య, కాంగ్రెస్ చొరవ

తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అంశం కొంతకాలంగా వివాదాస్పదంగా ఉంది. గత ప్రభుత్వం 34% రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీవోను సుప్రీంకోర్టు తిరస్కరించింది. దాంతో రిజర్వేషన్ల అంశం రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. ఈ న్యాయపరమైన చిక్కుల కారణంగా ఎన్నికల నిర్వహణలో జాప్యం జరుగుతోంది. అయితే హైకోర్టు గడువు విధించడంతో ఈ సమస్యను పరిష్కరించడానికి కాంగ్రెస్ పార్టీ ఈ వినూత్న మార్గాన్ని ఎంచుకుంది. ప్రభుత్వపరంగా రిజర్వేషన్లు ఖరారు కానప్పటికీ పార్టీ పరంగా టికెట్ల కేటాయింపులో ..మిగతా 2లో



## అంతరిక్ష రంగంలో 'ప్రైవేట్'కు

# భారీ టార్గెట్

- రాబోయే ఐదేళ్లలో 5 యూనికార్న్‌లు సృష్టించాలని ప్రధాని మోదీ పిలుపు
- ప్రస్తుతం ఐదుగా ఉన్న రాకెట్ ప్రయోగాలను ఏటా 50కి పెంచాలని సూచన
- గత 11 ఏళ్ల సంస్కరణలతో 350 స్టార్టప్‌లు వచ్చాయన్న ప్రధాని
- సామాన్యుడి జీవితాన్ని స్పేస్ టెక్నాలజీ సులభతరం చేస్తోందని వెల్లడి
- త్వరలో గగన్‌యాన్, భారత సొంత స్పేస్ స్టేషన్ ఏర్పాటు లక్ష్యం

న్యూఢిల్లీ, ఆగస్టు 23 (నమస్తే ఉదయం)

భారత అంతరిక్ష రంగంలో ప్రైవేట్ రంగం కీలక పాత్ర పోషించాలని, రాబోయే ఐదేళ్లలో కనీసం ఐదు యూనికార్న్‌లను సృష్టించాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఏడాదికి ఐదుగా ఉన్న రాకెట్ ప్రయోగాల సంఖ్యను 50కి పెంచే దిశగా కృషి చేయాలని ఆయన సూచించారు. శనివారం 'జాతీయ ..మిగతా 2లో

## కూకట్‌పల్లి బాలిక హత్య కేసును ఛేదించిన పోలీసులు

### ఓటిటి యూట్యూబ్ వెబ్ సిరీస్ వలన నేరస్తులుగా మారుతున్న బాలుడు




కూకట్ పల్లిలో జరిగిన బాలిక హత్య కేసును వివరిస్తున్న సిపి అవినాష్ మొహం తీ , ఇతర అధికారులు

శేరిలింగంపల్లి, ఆగస్టు 23 (నమస్తే ఉదయం)

కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గత నాలుగు రోజులుగా పోలీసులను పరుగులు పెట్టించి తీవ్ర సంచలనం సృష్టించిన బాలికత్య కేసును పోలీసులు ఛేదించారు. వెబ్ సిరీస్ లు ఓటిటి యూట్యూబ్ ప్రభావం సమాజం పై ఎంత ప్రభావం చూపుతున్నాయి. ఈ బాలిక హత్య కేసు ఒక ఉదాహరణ. తల్లిదండ్రులు పిల్లలను పట్టించుకోకుండా ఆండ్రాయిడ్ ఫోన్లు టీవీ ఇవ్వడంతో అవి వీక్షించిన పిల్లలు ఎంత ఘోరంగా తయారవుతారు ఈ కేసి నిలువెత్తు సాక్ష్యం. బాలిక హత్య కేసు ఓటిటి యూట్యూబ్ లు చూసి హత్యలు దోపిడీలు దొంగతనాలు ఎలా చేయాలో నేర్చుకుని ముక్కు పచ్చలారని మైనర్లు ఘోర నేరాలకు పాల్పడుతున్నారు. తాజాగా కూకట్ పల్లిలో జరిగిన బాలిక హత్య నేటి సమాజాన్ని ఎటువైపు తీసుకెళ్తుందో అర్థమవుతుంది. క్రికెట్ బ్యాట్ బాగుందని దానిని దొంగిలించేందుకు వెళ్లిన బాలుడు ఇంట్లో ఉన్న మైనర్ బాలికను హత్య చేసిన సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు మైనర్ కావడం ఆశ్చర్యానికి గురి చేసింది. వెబ్ సిరీస్ ఓటీడీలు యూట్యూబ్ తిలకించి పిల్లలను ఎలా పాడైపోతున్నారో ఈ కేసే నిదర్శనం. మైనర్ బాలిక కేసుకు సంబధించిన వివరాలను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి వివరించారు.

సైబరాబాద్ కమిషనర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపి మైనర్ బాలిక కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. నెల 18న కూకట్ పల్లిలో 10 సంవత్సరాల మైనర్ బాలికను పక్క ఇంట్లో నివాసముంటున్న మైనర్ బాలుడు(14) హత్య చేసినట్లు సిపి వివరించారు. గత నాలుగు రోజులుగా అనేక కోణాల్లో కేసును అనేక కోణాలలో విచారణ చేస్తున్న సమయంలో సమీపంలో ఉన్న ఓ వ్యక్తి ఇచ్చిన సమాచారం కేసుకి చాలా దోహదపడిందని చెప్పారు. బాలిక ఇంటికి సమీపంలో ఉంటున్న ఓ సాఫ్ట్వేర్ ఉద్యోగి ఇచ్చిన సమాచారంతో కేసు పీఠముడి వీడి నిందితుని అరెస్ట్ చేయడానికి ఉపయోగపడిందన్నారు. బాలుడు మృతురాలు ఇంటి సమీపంలో నివాసం ఉంటాడని మృతురాలు తమ్ముడితో రోజు క్రికెట్ ఆడే వాడని అన్నారు. గుర్తురాలే తమ్ముడు ఎన్నిసార్లు బ్యాట్ అడిగిన ఇవ్వకపోవడంతో అపహరించేందుకు ప్రయత్నించాడన్నారు. అందులో భాగంగా బ్యాట్ దొంగలించాలని చాలా రోజులగా ప్రయత్నిస్తున్నట్లు సిపి వెల్లడించారు. నాలుగు రోజులుగా అనేక మందిని విచారించమని సమీపంలో నివాసముండే ఓ సాఫ్ట్వేర్ ఉద్యోగి కొంత సమాచారంతో పాటు తమ బృందాలు సేకరించిన ఆధారాలతో ఎందుకని అరెస్టు చేయగలిగామని సీపీ తెలిపారు. హత్య జరిగిన సమయంలో ఉదయం 8:30 గంటల సమయంలో ఒక బాలుడు మృతురాలు ..మిగతా 2లో

## అధికారిక లాంఛనాలతో సురవరం అంతిమయాత్ర



- రేవంత్ రెడ్డి ఆదేశం
- ప్రస్తుతం కేర్ ఆసుపత్రి మార్చురీలో ఉన్న సురవరం భౌతికకాయం
- రేపు ఉదయం మఖ్దూం భవన్ కు తరలింపు
- అనంతరం గాంధీ మెడికల్ కాలేజీకి అంతిమయాత్ర

హైదరాబాద్, ఆగస్టు 23 (నమస్తే ఉదయం)

సీపీఐ సీనియర్ నేత, ఆ పార్టీ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి అంతిమయాత్రను అధికార లాంఛనాలతో నిర్వహించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఈ మేరకు తక్షణమే ఏర్పాట్లు ..మిగతా 2లో

## తక్షణం యూరియా సరఫరా చేయండి

### ఆర్ఎఫ్‌సిఎల్ సీఈఓ అలోక్ సింగాల్‌తో తుమ్మల

హైదరాబాద్, ఆగస్టు 23 (నమస్తే ఉదయం)

రాష్ట్రానికి ఆర్ఎఫ్‌సిఎల్ నుండి రావలసిన యూరియా కోటాలో ఇంకా 62,473 మెట్రిక్ టన్నులు అందలేదని ఎండీ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రానికి సరఫరా ఆలస్యమవ్వడంతో రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారని మంత్రి తెలిపారు. రైతుల పంటలపై ప్రతికూల ప్రభావం పడకముందే, రాష్ట్రానికి రావాల్సిన యూరియా సమయానికి అందేలా చర్యలు ..మిగతా 2లో



# ఎట్టకేలకు పంచాయతీ ఎన్నికలకు గ్రీన్‌సిగ్నల్!

మొదటి పేజీ తరువాయి...

42% టికెట్లను బీసీలకు ఇవ్వాలని నిర్ణయించడం ద్వారా సామాజిక న్యాయం పట్ల తమ కాంగ్రెస్ తీసుకున్న ఈ నిర్ణయం ఎన్నికల్లో ఆ పార్టీకి లాభం చేకూర్చవచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణ జనాభాలో బీసీలు అధిక సంఖ్యలో ఉన్నారు. ఈ వర్గానికి ఇంత పెద్ద సంఖ్యలో రిజర్వేషన్లు కల్పించడం ద్వారా వారి మద్దతును గెలుచుకోవాలని కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నిర్ణయం ఇతర రాజకీయ పార్టీలపై కూడా ఒత్తిడి పెంచుతుంది. బీఆర్ఎస్, బీజేపీ వంటి పార్టీలు కూడా బీసీ రిజర్వేషన్ల విషయంలో ఎలాంటి వైఖరి తీసుకుంటాయనేది ఇప్పుడు కీలకంగా మారింది. కాంగ్రెస్ పార్టీ కేవలం ఒక నినాదంగా కాకుండా ఆచరణాత్మకంగా బీసీలకు ప్రాధాన్యత ఇస్తోందని చూపించే ప్రయత్నంగా దీన్ని చూడవచ్చు.




### త్వరలో ఎన్నికల ప్రకటన

హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్‌ను విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు దగ్గరగా ఉండే సర్పంచ్ ఎన్నికలు అన్ని పార్టీలకు కీలకం. ఈ ఎన్నికలలో గెలుపోటములు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దిశను నిర్ణయిస్తాయి. కాంగ్రెస్ తీసుకున్న ఈ నిర్ణయం గ్రామీణ ప్రాంతాల్లో బీసీ ఓటర్లను ఎంతవరకు ఆకట్టుకుంటుంది. ఈ నిర్ణయం ఎన్నికల ఫలితాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందనేది ఆసక్తికరంగా మారింది.

# ఎన్డీయేకు సంఖ్యాబలం ఉన్నా గట్టిగానే పోటీ

**పహల్గామ్ దాడిని ఖండించిన**

**ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి**

**ఉగ్రవాదుల చర్యపై దేశ ప్రజల ఆవేదనే తనలోనూ ఉందని వెల్లడి**

**ఉపరాష్ట్రపతి ఎన్నిక లాంఛనప్రాయం కాదని, ప్రతి ఎంపీని ఓటు అడుగుతానని వెల్లడి**

న్యూఢిల్లీ, ఆగస్టు 23 (నమస్తే ఉదయం)

ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి, జస్టిస్ (రిటైర్డ్) బి. సుదర్శన్ రెడ్డి శనివారం కీలక వ్యాఖ్యలు చేశారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో అమాయక ప్రజలపై జరిగిన ఉగ్ర దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ ఘాతుకానికి పాల్పడిన కిరాతకుల విషయంలో దేశ ప్రజలందరిలో ఉన్న ఆవేదనే తనలోనూ ఉందని ఆయన స్పష్టం చేశారు. "అమాయకులను చంపారు, హంతకులను ఎవరూ సమర్థించరు. పహల్గామ్ దాడి విషయంలో భారతదేశంలో ఇలా భావించని వారు ఎవరైనా ఉన్నారా?" అని ఆయన మీడియా ప్రతినిధులను ప్రశ్నించారు. అయితే, పహల్గామ్ దాడికి ప్రతీకారంగా నియంత్రణ రేఖ వెంబడి ఉగ్రవాద శిబిరాలపై మే 7న భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' గురించి మాత్రం ఆయన ఆచితూచి స్పందించారు. ఈ సైనిక చర్యపై ఎలాంటి వ్యాఖ్యలు చేయడానికి నిరాకరించారు. "'ఆపరేషన్ సిందూర్' వివరాల్లోకి నేను వెళ్లలేదు, దానిని విశ్లేషించలేదు. ఇది పూర్తిగా భద్రతకు సంబంధించిన విషయం. పూర్తి అవగాహన లేకుండా నేను వ్యాఖ్యానించడం సరికాదు" అని జస్టిస్ రెడ్డి స్పష్టం చేశారు.

'ఆపరేషన్ సిందూర్'ను ఎన్డీయే ప్రభుత్వం రాజకీయం చేస్తోందని విపక్షాలు ఆరోపిస్తున్న తరుణంలో జస్టిస్ సుదర్శన్ రెడ్డి వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇదే అంశంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ గతంలో చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఈ నేపథ్యంలో, ఉపరాష్ట్రపతి ఎన్నికల ముందు ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఆచితూచి స్పందించారు.

### ఎన్నిక లాంఛనప్రాయం కాదు

సెప్టెంబర్ 9న జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నిక గురించి మాట్లాడుతూ, ఎన్డీయే కూటమికి సంఖ్యాబలం ఉన్నంత మాత్రాన ఈ పోటీని లాంఛనప్రాయంగా చూడకూడదని అన్నారు. ఎన్డీయే అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ బరిలో ఉన్నప్పటికీ, తాను ప్రతి ఎంపీని వ్యక్తిగతంగా ఓటు అభ్యర్థిస్తానని తెలిపారు.

"ఈ పోటీలో లాంఛనప్రాయం ఏమీ లేదని నేను భావిస్తున్నాను. అది కేవలం అపోహ మాత్రమే. పార్లమెంటులో పార్టీల సంఖ్య కనిపించినా, ఓటు వేసేది వ్యక్తిగతంగా ఎంపీలే. నా అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని ప్రతి ఎంపీని కోరుతున్నాను" అని ఆయన పేర్కొన్నారు. 79 ఏళ్ల జస్టిస్ సుదర్శన్ రెడ్డికి న్యాయవ్యవస్థలో అపార అనుభవం ఉంది. ఆయన సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా, గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా విశేష సేవలు అందించారు.

# సమస్య ఉంటే మా ఉత్పత్తులు కొనకండి

**పాక్, అమెరికాల బంధంపైనా కామెంట్స్**

**ట్రంప్ సుంకాలపై జైశంకర్ ఘాటు వ్యాఖ్యలు**

హైదరాబాద్, ఆగస్టు 23 (నమస్తే ఉదయం)

రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దంటూ భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనపు సుంకాలు విధించడంపై భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఘాటుగా స్పందించారు. భారత్ నుంచి చమురు, రిఫైన్డ్ ఉత్పత్తులు కొనుగోలుపై ఏద్కైనా సమస్యలు ఉంటే ఇక్కడి ఉత్పత్తులు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని అన్నారు. వ్యాపార అజెండాతో సాగుతున్న అమెరికా యంత్రాంగానికి మద్దతిస్తున్న కొన్ని దేశాలు ఇతరులపై నిందలు వేసే ప్రయత్నాలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. ప్రస్తుత అమెరికా అధ్యక్షుడిలా విదేశాంగ విధానాన్ని ఇంత బహిరంగంగా నిర్వహించిన ఏ అధ్యక్షుడిని గతంలో చూడలేదన్నారు. వాణిజ్య అంశాలతో పాటు- వాణిజ్యేతర వ్యవహారాలకు టారిఫ్‌లు వినియోగిస్తుండటం కొత్తగా ఉందని ఉన్నారు. ఒక్క భారత్‌తోనే కాకుండా ప్రపంచంలోని చాలా దేశాలతో ఆయన డీల్ చేస్తున్న విధానం ఇలాగే ఉందన్నారు. వాణిజ్య సుంకాలను 50 శాతానికి పెంచుతున్నట్లు- ట్రంప్ ప్రకటించడానికి ముందు రష్యా చమురు అంశం గురించి అమెరికాతో తామెలాంటి చర్చలు జరపలేదని ఎనకానిక్ -టైమ్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సులో జైశంకర్ తెలిపారు. భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని చెప్పారు. భారత్‌తో ఘర్షణపూరిత వాతావరణాన్ని కొనసాగిస్తున్న వేళ.. పాకిస్థాన్-అమెరికా మధ్య స్నేహం ఇటీవల పెరుగుతున్నట్లు- కనిపిస్తోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ రెండు దేశాల సంబంధాలపై విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ రెండు దేశాలకూ ఓ చరిత్ర ఉందని, గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదేనన్నారు. ఈ సందర్భంగా ఒసామా బిన్ లాడెన్‌ను హతమార్చిన ఘటనను ఉటంకిస్తూ.. అమెరికా సైన్యం అబోటాబాద్‌లో జరిపిన ఆపరేషన్‌ను గుర్తుచేశారు. ఆ రెండు దేశాలకు పరస్పర చరిత్ర ఉంది. అంతేకాదు.. గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదే. ఇటువంటివి మనం చూడటం కొత్తవిరీ కాదు. ఇదే అమెరికా సైన్యం అబోటాబాద్ వెళ్లి ఎవర్ని గుర్తించిందో మనందరికీ తెలుసు' అని జైశంకర్ పేర్కొన్నారు.

# అంతరిక్ష రంగంలో 'ప్రైవేట్'కు భారీ టార్గెట్

మొదటి పేజీ తరువాయి...

అంతరిక్ష దినోత్సవం' సందర్భంగా ప్రధాని వర్చువల్ విధానంలో దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. గత 11 ఏళ్లలో అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన విజయాలను ప్రధాని కొనియాడారు. "భారత అంతరిక్ష ప్రయాణం మన శాస్త్రవేత్తల ప్రతిభ, నూతన ఆవిష్కరణలకు నిదర్శనం" అని ఆయన అన్నారు. ఒకప్పుడు నిబంధనలతో వెనుకబడిన అంతరిక్ష రంగానికి తమ ప్రభుత్వం ప్రైవేటు భాగస్వామ్యం కల్పించడం ఒక వరంగా మారిందని, ఇది వరుస విజయాలకు కారణమైందని మోదీ వివరించారు. ప్రభుత్వ సంస్కరణల ఫలితంగానే ఈ రంగంలో 350కి పైగా స్టార్టప్‌లు వచ్చాయని తెలిపారు. అంతరిక్ష సాంకేతికత ఇప్పుడు ప్రభుత్వ పరిపాలనలోనూ భాగమైందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. "పంటల బీమా పథకాల కోసం శాటిలైట్ ఆధారిత అంచనాలు, మత్స్యకారులకు ఉపగ్రహాల ద్వారా సమాచారం, విపత్తుల నిర్వహణ, పీఎం గతి శక్తి మాస్టర్ ప్లాన్‌లో జియోస్పేషియల్ డేటా వాడకం వంటివి సామాన్యుడి జీవితాన్ని సులభతరం చేస్తున్నాయి" అని ఆయన వివరించారు. భవిష్యత్ ప్రణాళికల గురించి మాట్లాడుతూ, శాస్త్రవేత్తల కృషితో త్వరలోనే భారత్ 'గగన్‌యాన్' మిషన్‌ను ప్రయోగిస్తుందని, రాబోయే కాలంలో మన దేశం సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని (స్పేస్ స్టేషన్) కూడా నిర్మిస్తుందని మోదీ ధీమా వ్యక్తం చేశారు. అంతరిక్ష రంగంలో నూతన తరం సంస్కరణలను కొనసాగించేందుకు ప్రభుత్వానికి సంకల్పం ఉందని చెబుతూ, యువతకు అపార అవకాశాలు కల్పించే ఈ రంగం వృద్ధిలో పాలుపంచుకోవాలని ప్రైవేట్ సంస్థలను ప్రధాని ఆహ్వానించారు.

# అధికారిక లాంఛనాలతో సురవరం అంతిమయాత్ర

మొదటి పేజీ తరువాయి...

చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆయన ఆదేశించారు. వృద్ధాప్యం, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సురవరం నిన్న రాత్రి గచ్చిబౌలిలోని కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. రేపు ఉదయం 9 గంటలకు గచ్చిబౌలి కేర్ ఆసుపత్రి నుంచి సురవరం భౌతికకాయాన్ని పార్టీ రాష్ట్ర కార్యాలయమైన మఖ్దూం భవన్‌కు తరలిస్తారు. అక్కడ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజల సందర్శనార్థం ఉంచుతారు. మధ్యాహ్నం 3 గంటలకు మఖ్దూం భవన్ నుంచి గాంధీ మెడికల్ కాలేజీ వరకు అంతిమయాత్ర కొనసాగుతుంది. ఊరేగింపు ప్రారంభానికి ముందు ప్రభుత్వ లాంఛనాలతో పోలీసులు ఆయన పార్థివ దేహానికి గౌరవ వందనం సమర్పిస్తారు. సాయంత్రం 5 గంటలకు వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం సురవరం పార్థివ దేహాన్ని గాంధీ మెడికల్ కాలేజీకి అప్పగిస్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుతో పాటు పలు పార్టీల నాయకులు హాజరయ్యే అవకాశం ఉంది.



# జేఎన్టీయుహెచ్ ఎన్ఎస్ యుఐ విద్యార్థి సంఘం యూనివర్సిటీ ప్రెసిడెంట్‌గా సన్నీ ఇమన్యుయేల్ నియామకం

**అభినందించిన టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్**

కూకట్‌పల్లి, ఆగస్టు 23 (నమస్తే ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని జేఎన్టీయుహెచ్ కు కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి సంఘం ఎన్ఎస్ యుఐ యూనివర్సిటీ ప్రెసిడెంట్ గా నూతనంగా నియమితులైన సన్నీ ఇమన్యుయేల్ టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ను మూసాపేట్ లోని హేమ దుర్గా భవాని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సన్నీ వారి బృందాన్ని బండి రమేష్, గొట్టుముక్కల వెంకటేశ్వర రావు శాలువాతో సత్కరించి వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జేఎన్టీయుహెచ్ జేఏసీ స్టేట్ ప్రెసిడెంట్ బాలానగర్ సందీప్, వర్కింగ్ ప్రెసిడెంట్ దాస్యం విక్రాంత్, శ్రీకాంత్, రాంచరణ్, ఉదయ్ తివారి, శశి ప్రీతం, సలీం, భార్గవ్, అభిషేక్, సృజన్ లు పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపాలి

మొదటి పేజీ తరువాయి...

ఆయన అన్నారు. ఈరోజు మీడియాతో మాట్లాడుతూ, హైదరాబాద్‌లో దాదాపు 4 లక్షల డబుల్ ఓట్లు ఉన్నాయని, రాష్ట్రంలో ఓటర్ల జాబితాను సమగ్రంగా సవరించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. తాము ఓట్ల చోరీకి పాల్పడితే లోక్‌సభలో తమ పార్టీ సీట్లు ఎందుకు తగ్గాయని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రానికి యూరియా సరఫరా అంశంపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనతో ఫోన్‌లో మాట్లాడారని కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణకు అదనంగా 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా కావాలని కోరారని, రాష్ట్రానికి రావాల్సిన వాటాను తప్పకుండా పంపిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం సాంకేతిక కారణాల వల్ల రామగుండం ఫ్యాక్టరీలో యూరియా ఉత్పత్తి నిలిచిపోయిందని ఆయన వివరించారు. పార్టీ ఫిరాయింపుల అంశంపై స్పందిస్తూ, ఈ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ దొందూ దొందేనని విమర్శించారు. బీజేపీలోకి ఎవరైనా రావాలనుకుంటే, తమ పదవులకు రాజీనామా చేసి రావాలని ఆయన స్పష్టం చేశారు. మొయినాబాద్ ఫాం హౌస్ కేసుతో తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని మరోసారి తేల్చి చెప్పారు. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుపై మాట్లాడుతూ, మెట్రో ప్రస్తుతం నష్టాల్లో నడుస్తోందని, దీంతో కొత్త లైన్ల నిర్మాణానికి ఎల్ అండ్ డీ సంస్థ సుముఖంగా లేదని అన్నారు. అయితే, మెట్రో రెండో దశ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. బీహార్‌లో బీజేపీ తప్పకుండా అధికారం చేపడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# తక్షణం యూరియా సరఫరా చేయండి

మొదటి పేజీ తరువాయి...

తీసుకోవాలని మంత్రి కోరారు. రావాల్సిన యూరియా కోటా మొత్తాన్ని పూర్తిగా సరఫరా చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ముందుగా కనీసం 50 శాతం యూరియాను ఈ వారంలోనే పంపేలా చూడాలని ఆయన సూచించారు. రైతులకు అసౌకర్యం కలగకుండా ఎరువుల పంపిణీ తక్షణమే జరగాలని మంత్రి స్పష్టం చేశారు. దీనికి స్పందించిన ఎఈర ఎండి, రాష్ట్రానికి కావలసిన యూరియాను త్వరలోనే సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. రైతుల అవసరాలను తీర్చడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ప్రస్తుతం 42 వేల మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందని, ఈ రోజు మరో 6543 మెట్రిక్ టన్నుల యూరియా రానుందని మంత్రి తెలిపారు. అలాగే ఈ నెల చివరి వరకు వివిధ తేదీలలో మరో 37,877 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చే అవకాశం ఉందని తుమ్మల అన్నారు. యూరియా సరఫరా కోసం ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల పేర్కొన్నారు. సచివాలయంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆర్ఎఫ్‌సిఎల్ సీఈఓ అలోక్ సింగాల్ మరియు ఎన్ఎఫ్సిఎల్ తెలంగాణసేల్స్ మేనేజర్, రాజేశ్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి యూరియా కొతపై వారితో చర్చించారు.

# కూకట్‌పల్లి బాలిక హత్య కేసును ఛేదించిన పోలీసులు

మొదటి పేజీ తరువాయి...

ఇంటి సమీపంలో తచ్చాడుతు కనిపించినట్లు పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో పోలీసులు హత్య చేసిన మైనర్ బాలుని అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించాడన్నారు. కేసు విచారణలో పోలీసులను అనుమానం రాకుండా ఉండేందుకు నిందితుడు పోలీసుల వెంట తిరగడం తో పాటు తప్పుదోవ పట్టించేందుకు అనేక ప్రయత్నం చేశాడు. నెలరోజుల క్రితమే దొంగతనం హత్యలు చేయడంపై పేపర్ లో రాసుకొని ప్లాన్ చేశాడు. యూట్యూబ్ ఓటీడీలో హత్య, దొంగతనం ఎలా చేయాలి తప్పించుకోవడం ఎలా అనే విషయంపై శోధించేవాడని పోలీసులు తెలిపారు. మృతురాలు నిందితుడు ఇల్లు పక్కనే ఉండటంతో పిట్టగోడ మీద నుంచి దూకి బాలిక ఇంట్లోకి వెళ్లి బ్యాట్ దొంగలించుకుని వస్తున్న సమయంలో మృతురాలు చూసి కేకలు వేసింది. దీంతో భయపడిన బాలుడు తన వెంట తెచ్చుకున్న కత్తితో బాలికను ఇష్టం వచ్చినట్లు మెడ పైన కడుపులోని 20 పోట్లు బాలిక చనిపోయిందని నిర్ధారించుకున్న తర్వాత వెళ్లిపోయాడని సిపి వివరించారు. ఇంటికి వెళ్ళిన తర్వాత కత్తి కడిగి తను వేసుకున్న బట్టలను వాషింగ్ మిషన్లు వేసినట్లు సిపి తెలిపారు. బాలుడు పదవ తరగతి చదువుతున్నప్పటికీ సక్రమంగా పాఠశాలకు వెళ్లేవాడు కాదని నిత్యం యూట్యూబ్ ఓటీటీ లోని నేరపూరిత వెబ్ సిరీస్ లు తిలకించేవాడని తమ విచారణలో చేరినట్లు చెప్పారు. తనకు నచ్చిన బ్యాట్ కోసమే బాలిక ఇంటికి వెళ్లినట్లు వివరించారు. మతురాలు ఇంట్లో పోయిన డబ్బులు విషయం ఎన్ని సార్లు అడిగినా డబ్బు గురించి చెప్పడం లేదన్నారు. బ్యాట్ తీసుకొని వెళ్తుండగా దొంగ దొంగని బాలిక అడ్డుకుందని పారిపోయేందుకు ప్రయత్నించానని చొక్కాను పట్టుకుని కేకలు వేసింది. దీంతో బాలికను నెట్టేయడంతో మంచం పై పడిపోయిందని ఆ తర్వాత విచక్షణారహితంగా కత్తితో పొడిచి నిందితుడు భవనం పైన



పిట్టగోడ దూకి పారిపోయాడని సిపి అవినాష్ మహతి తెలిపారు. బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ మాట్లాడుతూ నిందితుడికి క్రైమ్ సిరీయల్స్ చూసే అలవాటు ఉందని విచారణలో నిందితుడు నేరం ఒప్పుకున్నాడని చెప్పారు. నిందితుడి ఇంట్లో తనిఖీలు చేయాగా నిందితుడి రాసుకున్న లేఖతోపాటు కత్తి దొరికిందని చెప్పారు. స్థానికంగా వచ్చిన సమాచారంతోపాటు తమ ఎస్ఓటి బృందం నిందితుని గుర్తించి అరెస్ట్ చేసినట్టు డీసీపీ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టి డి సి పి శోభన్ బాబు, క్రైమ్ డిసిపి ముత్యం రెడ్డి, అడిషనల్ డీసీపీ రామ్ కుమార్ తో పాటు పలువురు పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. బాలిక హత్య కేసును ఛేధించిన దర్యాప్తు బృందం సభ్యులను అధికారులను సిపి అభినందించారు.

### అనుమానం అంతా మృతురాలు తండ్రిపై.

సాఫ్ట్వేర్ ఉద్యోగి సమాచారం ఇవ్వకపోతే తండ్రిని ఇరికించే ఆలోచనలో పోలీసులు.

చివరి క్షణంలో టేక్కి ఇచ్చిన సమాచారంతో నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు.

గత నాలుగు రోజులుగా అంతుచిక్క కుండా ముప్పు తిప్పలు పెడుతున్న బాలిక మృతి కేసు పోలీసులకు పెద్ద సమస్యగా మారింది. అనేకమంది అనుమానితులను సమీపంలోని నివాసముంటున్న వారిని విచారించిన పోలీసులకు ఎలాంటి సమాచారం దొరకలేదు. ఎంతసేపు సీసీ కెమెరాల ఫుటేజ్ మీదే ఆధారపడిన పోలీసులకు నాలుగో రోజు కూడా ఎలాంటి క్లూ దొరకలేదు. శుక్రవారం మధ్యాహ్నం వరకు సిసి ఫుటేజ్ లో తిలకించిన పోలీసులకు బాలిక తండ్రి ఇంటికి వచ్చి వెళ్లిన విజువల్స్ మాత్రమే కనబడ్డాయి. గత నాలుగు రోజుల్లో బాలిక తండ్రిని పోలీసులు పలుమార్లు పిలిచి విచారించారు. కుటుంబంలో ఏదైనా తగాదాలు ఉన్నాయా ఎవరైనా పాడని వారు ఉన్నారా ఎవరి మీదనైని అనుమానం ఉందా అని బాలిక తండ్రిని గుచ్చి గుచ్చి ప్రశ్నలు సంధించారు. భార్యాభర్తల మధ్య ఏమైనా గొడవలున్నాయ అని ప్రశ్నలు వేశారు. ఎలాంటి క్లూ దొరకపోవడంతో పోలీసులకు తండ్రి మీదే అనుమానం అనుమానం పడ్డారు. దర్యాప్తు మొత్తం తండ్రి చుట్టూ తిరుగుతున్న సమయంలో టేక్కి ఇచ్చిన చిన్న క్లూ పోలీసులకు కొండంత బలం ఇచ్చింది. దాంతో పోలీసులు దర్యాప్తు బాలుడు వైపు తిప్పారు. క్షణాల్లో బాలుడి అదుపులోకి తీసుకుని విచారించగా నిందితుడు హత్య చేశానని బ్యాట్ దొంగలించేందుకు వెళ్లి తిరిగి వస్తుండగా బాలిక చూడటం వలన హత్య చేయడం జరిగిందని చెప్పడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. లేకపోతే పోలీసులు బాలిక తండ్రిని అనుమానించి అరెస్టు చేయాలని అనుకున్న చివరి క్షణంలో సాఫ్ట్వేర్ ఉద్యోగి ఇచ్చిన చిన్న క్లూ తో నిందుతుంది అరెస్టు చేయడం జరిగింది. సాఫ్ట్వేర్ ఉద్యోగి ఆరోజు ఇంటి నుండే పని చేయడం బాలుడు ఇంటి ముందు తచ్చాడటం ఆ విషయం పోలీసులకు చెప్పడంతో కేసు చిక్కుముడు వీడినట్లు అయింది. సాఫ్ట్వేర్ ఉద్యోగి నాకెందుకులే అనుకుంటే కేసు ఇప్పటికి కూడా తేలక పోయేది.

# పాత ఫెన్షన్ విధానాన్ని అమలు చేయాలి



ప్రొఫెసర్ జయశంకర్ ప్రాంగణం లో నిరసన వ్యక్తం చేస్తున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం బోధన, బోధనేతర సిబ్బంది



మాట్లాడుతున్న ఆల్ యూనివర్సిటీస్ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఛైర్మన్ ఎం శ్రీనివాస్ యాదవ్

## వ్యవసాయ వర్సిటీ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు

బుద్వేల్, ఆగస్టు 23(నమస్తే ఉదయం): ఐదు సంవత్సరాలు ఎంపీ, ఎమ్మెల్యేలుగా పనిచేస్తున్న ప్రజా ప్రతినిధులకు జీవితాంతం ఫెన్షన్ ఇస్తున్న ప్రభుత్వం నలబై సంవత్సరాలు ప్రభుత్వ ఉద్యోగం చేసే వారికి ఫెన్షన్ ఇవ్వకం పోవడం బాధాకరమని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉద్యోగ, ఉపాధ్యాయ, ఫెన్షనర్ల సంఘం నాయకులు ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రంలో పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తు శనివారం భోజన విరామ సమయంలో వర్సిటీ లోని ప్రొఫెసర్ జయశంకర్ ప్రాంగణం వద్ద ఉద్యోగులు, అధ్యాపకులు, ఫెన్షనర్లు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆల్ యూనివర్సిటీస్ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఛైర్మన్ ఎం శ్రీనివాస్ యాదవ్, తెలంగాణ అగ్రికల్చరల్ సైంటిస్ట్ అసోసియేషన్ (టాసా) అధ్యక్ష. ప్రధాన కార్యదర్శులు డాక్టర్ కె. పవన్ చంద్రారెడ్డి, డాక్టర్ సల్లా సౌజన్య, మాజీ అధ్యక్షుడు డాక్టర్ బి.విద్యాసాగర్, నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్ జయరాం, సంయుక్త కార్యదర్శి జి.పరమేశ్, ఉద్యోగ సంఘం మాజీ నేత, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. ఎ నయీమ్ లు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని చెప్పిందని గుర్తు చేశారు. దాని ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్రంలో కాంట్రిబ్యూటరీ ఫెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమ లు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ ఉద్యోగులకు 2019 నుంచి కేంద్ర ప్రభుత్వ వాటా గా 14 శాతం ఇస్తుంటే రాష్ట్ర ప్రభుత్వ వాటా గా కూడా 14శాతం ఇవ్వాల్సి ఉండగా, కేవలం 10శాతమే ఇస్తుందని, 2019 నుంచి రావాల్సిన మిగతా నాలుగు శాతం కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలన్నారు. ప్రభుత్వాలు ఉద్యోగ వ్యతిరేక విధానాలను అవలంభించకూడదన్నారు. విద్యా, వైద్యం లు ఉచితంగా అందజేయాలని కోరారు. ఫెన్షన్ ఉద్యోగుల హక్కు అని గుర్తు చేశారు. రాజుల కాలంలో కుల వృత్తులు చేసుకునే వారికి సైతం బహుమానంగా మాన్యాలు ఇచ్చేవారని గుర్తు చేశారు. పాత పెన్షన్ విధానం సాధనకు ఉద్యోగులతో సెప్టెంబర్ 1వ తేదీన పెద్ద ఎత్తున నిరసన తెలుపడం జరుగుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘం నాయకులు ఎం.రాజు, షేక్ నజీర్, ఎస్ యాదయ్య ముదిరాజ్, టాసా ప్రతనిధులు డాక్టర్ జె కమలాకర్, డాక్టర్ రమేశ్, డాక్టర్ పి.ప్రశాంత్, విశ్రాంత ఉద్యోగ సంఘం నాయకులు జి. అంజయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

### తహసీల్దార్ కు వినతి పత్రం అందజేసిన టీపీయూఎస్ ప్రతినిధులు

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతు టీపీయూఎస్ ప్రతినిధులు కె. హనుమం తురావు, కోట్ల కాశీరావు, ఎం.బాలక్రిష్ణ, జి.బాలక్రిష్ణ, విజయమ్మ, శ్రీకాంత్, మోహన్లు రాజేం ద్రనగర్ తహసీల్దార్ బి.రాములు కు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తమకు పాత పెన్షన్ విధానం అమలు జరుగుతుందని ఎంతో సంతోషపడ్డామని, నేటికి అమలు కాకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మెనిఫెస్టోలో పెట్టినప్పటికీ ఇంకా అమలు చేయకపోవడం బాధాకరమన్నారు.



బాలకృష్ణ, వెంకటేష్, వినోద్ కుమార్

# నేడు హెల్పింగ్ హ్యాండ్స్ పొదుపు సంఘం వార్షికోత్సవం



సహాయ హస్తం

బుద్వేల్, ఆగస్టు 23 (నమస్తే ఉదయం): బుద్వేల్ శ్రీ శివ సాయి కాలనీ లో గల హెల్పింగ్ హాండ్స్ పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం ( పరిమిత) 8వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం సాయంత్రం 7 గంటలకు నిర్వహించడానికి సంఘం సభ్యులు సన్న హాలు చేస్తున్నారు. సంఘం అధ్యక్షులు బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి వినోద్, కోశాధికారి వెంకటేష్ ల ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరగనున్నాయి. సంఘ సభ్యులైన జి యాదగిరి నివాసంలో జరగనున్న వార్షికోత్సవ వేడుకలలో సంఘ సభ్యులు అందరు కుటుంబ సమేతంగా పాల్గొననున్నారు. ఈ సందర్భంగా సభ్యులకు డివిడెంట్ పంచడంతోపాటు చిన్నారులకు పాటలు, నృత్య పోటీలను నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. అనంతరం సభ్యులందరు కలిసి భోజనాలు చేయడానికి ఏర్పాట్లు చేశారు. ఎనిమిది సంవత్సరాల క్రితం 11 మందితో ఏర్పాటు చేసిన ఈ పొదుపు సంఘం లో నేడు 39 మంది సభ్యులుగా ఉన్నారు.



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తి వాసులు

# మార్కండేయ నగర్‌లో అమావాస్య అన్నదానం

రాజేంద్రనగర్ , ఆగస్టు 23(నమస్తే ఉదయం)అన్ని దానాల్లో కంటే అన్నదానం మిన్న అన్ని మార్కండేయ నగర్ నవోదయ యూత్ అధ్యక్షులు కోట పవన్ అన్నారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్ పోచమ్మ తల్లి దేవాలయం వద్ద ప్రతినెల అమావాస్య రోజు అన్నదాన వితరణ నిర్వహిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమానికి నిర్వాహాకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి అమావాస్య రోజు అన్నదానం చేయడం సంతోషంగా ఉందని వివరించారు. అన్నదానం అంటేనే మనతో ఏ బంధం లేని నిరు పేదలను భగవంతునిగా భావించి చేసే మహత్కార్యం ఇదని, అన్నదానం జరిగే చోటకు భగవంతుడు పేదవారి రూపం దాల్చి వస్తాడని పురాణాలు చెపుతాయని ఆయన అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో గద్దె కృష్ణ, గద్దె యాదగిరి శిరాందాస్ నరేందర్, కోట శ్యామ్, కైరంకొండ శంకర్, బాస కృష్ణ, ఎస్. ప్రభాకర్, అవారి శంకర్, శేషిరాజ్, శివ, చిన్న, రాజు, లలీప్ యాదవ్, వేంకట్, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





భవన నిర్మాణ కార్మికుల సంఘం బుద్వేల్, శివరాంపల్లి, ఉడంగడ్డ కమిటీ సభ్యులు

# ప్రతి కార్మికుడు భీమా కార్డులు తీసుకోవాలి: సుంకర రామ్మోహన్

బుద్వేల్, ఆగస్టు 23 (నమస్తే ఉదయం): భవన నిర్మాణ, ఇతర నిర్మాణ రంగాలలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడు కార్మిక శాఖ అందజేసే ఇన్సూరెన్స్ కార్డులు తప్పని సరిగ్గా తీసుకుని ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలను పొందుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకర రామ్మోహన్ తెలిపారు. బుద్వేల్, శివరాంపల్లి యూనిట్ల భవన నిర్మాణ కార్మిక సం ఘాల మహ సభలు శనివారం కార్మిక నాయకుడు బచ్చల కూర స్వామీ అధ్యక్షతన జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు సుంకర రామ్మోహన్ పాల్గొని ప్రసంగించారు. భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులకు ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని, వాటిని పొం దుకోవాలంటే భీమా కార్డులను తీసుకోవాలన్నారు.

### బుద్వేల్ యూనియన్ నూతన కమిటీ అధ్యక్షుడుగా శ్రీపాల్ రెడ్డి

బుద్వేల్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్యక్షుడుగా శ్రీపాల్ రెడ్డి నియమితులైనారు. కార్యదర్శిగా జూట్కూర్ మణ్యం, కోశాధికారి కప్పెట రాజు, ఉపాధ్యక్షులుగా యాదయ్య, రంగస్వామీ, చం ద్రశేఖర్, సహాయ కార్యదర్శులు నర్సింగ్, ఈరపోగు స్వామి, వినయ్ కుమార్, మహిళ ఉ పాధ్యక్షురాలు కవిత, కప్పెట రాధలను ఎన్నుకున్నారు.

### శివరాంపల్లి కమిటీ అధ్యక్షులుగా పి.శ్రీనివాస్ :

శివరాంపల్లి భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడుగా పి.శ్రీనివాస్, కార్యదర్శిగా రేక్యా నాయక్, కోశాధికారిగా కె. శంకర్, ఉపాధ్యక్షుడుగా రామేశ్వరం అరవింద్, ఆకుల యాదయ్య, వేముల సత్యం, నేనావత్ తిరుపతి, సహయ కార్యదర్శులుగా కె. ప్రభాకర్, బానోత్ శంకర్, అకుల చం ద్రకళ, కావలి అమృతను ఎన్నుకోవడం జరిగింది.

వట్టెపల్లి అధ్యక్షుడుగా రాముగౌడ్, కార్యదర్శిగా గోపాల్, ఉపాధ్యక్షులుగా సతీష్, కోశాధికారిగా చాం ద్ పాష, గౌరవ అధ్యక్షులుగా అక్రమ్, రహీమ్లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వెం కటయ్య, విజయ్ కుమార్, బుగ్గయ్య, గడ్డి యాదయ్య, తిమ్మప్ప, జి.బాలస్వామీ, జయేందర్, సావిత్రమ్మ, ఆంజనేయులు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ ఎస్సీ బాలుర వసతి గృహంలో తనిఖీలు నిర్వహిస్తున్న విజిలెన్స్ అధికారులు

# రాజేంద్రనగర్ లోని సంక్షేమ వసతి గృహాలలో పౌరసరఫరాల శాఖ విజిలెన్స్ అధికారుల తనిఖీలు

బుద్వేల్, ఆగస్టు 23 (నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ లోని ఎస్సీ బాలురు, బాలికలు, బీసీ బాలికల సంక్షేమ వసతి గృహాలలో శనివారం పౌరసరఫరాల శాఖ విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. వసతి గృహాలలో సౌకర్యాలు ఎలా ఉన్నాయి... పరిశుభ్రత పాటిను బిన్నారా.. విద్యార్థులకు పెట్టే ఆహారం బాగుందా అనే వివరాలను పరిశీలించారు. సివిల్ సప్లై విజిలెన్స్ అడిషనల్ ఎస్పీ సూర్యనారాయణ, డీఎస్పీ ఎ రమేశ్, డిప్యూటీ తహసీల్దార్ రామక్రిష్ణ, రమణ, క్రిష్ణ, మోహినుద్దీన్ లు ఈ తనిఖీలలో పాల్గొన్నారు. వసతి గృహాలలో మరుగుదొడ్లు శుభ్రంగా లేవని వారి పరిశీలనలో తేలింది. బాత్రూమ్ డోర్లు సరిగ్గా లేవని గుర్తించారు. ఎస్సీ బాలుర వసతి గృహంలో 430 కిలోల బియ్యం తక్కువగా ఉన్నట్లు విజిలెన్స్ అధికారుల విచారణ లో తేలింది. ఈ సందర్భంగా ఆడిషనల్ ఎసీపీ సూర్యనారాయణ మాట్లాడుతూ, ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ఇప్పటి వరకు 10 సంక్షేమ వసతి గృహాలను తనిఖీ చేయడం జరిగిందన్నారు.త్వరలో రంగారెడ్డి జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాలను తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు సరిగ్గా అంచుతున్నాయా లేదా అని చూడటానికి ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు.



పేకాట స్థావరం లో లభించిన పేకాట ముక్కలు, డబ్బులు

# అలీ నగర్‌లో పేకాట ఆడుతున్న నలుగురు అరెస్ట్, మరో ముగ్గురు పరారీ

బుద్వేల్, ఆగస్టు 23 (నమస్తే ఉదయం) : అలీనగర్ లో నిర్మాణంలో ఉన్న ఓ భవనంలో పేకాట అడుతున్న ఏడుగురిలో నలుగురిని సైబరాబాద్ ఎస్ఓటీ, మైలా□దేవుపల్లి పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. పేకాట ఆడుతున్న మరో ముగ్గురు తప్పించుకున్నారు. వారి నుంచి రూ. 19,500 నగదు, రెండు కార్లు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి.... ఈ నెల 22న రాత్రి 11:30 గంటల సమయంలో మైలార్ దేవుపల్లి పరిధిలోని అలీనగర్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఓ భవనంలో పేకాట ఆడుతున్నారని పోలీసులకు సమాచారం అందింది. దీంతో సైబరాబాద్ ఎస్ఓటీ టీమ్, మైలారేవుపల్లి పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో పేకాట అడుతున్న ఆసిఫ్ నగర్ మంగళహాట్ కు చెందిన వ్యాపారి ఎండీ ఫరీద్ (45), రాజేంద్రనగర్ కు చెందిన వ్యాపారి మహ్మద్ ఖుర్రమ్ (43), అత్తాపూర్ కు చెందిన వ్యాపారి సయ్యద్ అయ్యూబ్ (42), చాంద్రాయణగుట, బండ్లగూడ కు చెందిన వాచ్మెన్ ఎ.శివ (29)లను అరెస్ట్ చేశారు. బేగంబజార్ కు చెందిన ఎండీ రహమాన్, మల్లెపల్లి కి చెం దిన ఎండీ ఇర్ఫాన్, మహ్మద్ అనే వ్యక్తులు తప్పించుకు పారిపోయారు. వీరి నుంచి నాలుగు స్మార్ట్ ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలు, రెండు కార్లు స్వాధీనం చేసుకున్నారు. కేసును మైలార్దేవుపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



అధికారులకు వినతి పత్రం అందచేస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు

# హసన్ నగర్‌లో డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలి

బుద్వేల్, ఆగస్టు 23 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ హసన్ నగర్ లో జలమండలి కార్యాలయం వద్ద ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు శనివారం నిరసన వ్యక్తం చేశారు. హసన్నగర్ ప్రాంతంలోని నాలలను శుభ్రం చేయాలన్నారు. వర్షాకాలంలో రోడ్డు పైకి పారుతున్న వరద నీటిని రోడ్డుపైన పారకుండ ప్రణాళికలు రూపొందించాలన్నారు. డ్రైనేజీ వ్యవస్థను పటిష్ట పరచలాలన్నారు. డ్రైనేజీ నుంచి తొలగించిన వ్యర్థ పదార్థాలను, మట్టిని అక్కడి నుంచి వెంటనే తొలగించాలన్నారు. కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ నాయకురాలు హెమా జిల్లోజు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అక్రమ రవాణా మరియు
# మహిళా సమస్యలపై అవగాహన సదస్సు

గద్వాల టౌన్, అగస్టు 23(నమస్తే ఉదయం)మిషన్ పరివర్తనం కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలోని ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మిషన్ శక్తి, మహిళా %ఽ% శిశు సంక్షేమ శాఖ మరియు సిడిపిఎఓ, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో "మహిళల అక్రమ రవాణా మరియు మహిళా సమస్యలపై అవగాహన సదస్సు" నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిడిపిఓ అక్షరాదీపిక మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న మహిళా మరియు బాలికల అక్రమ రవాణా సమస్యలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగియుండాలని అన్నారు. మిషన్ శక్తి కోఆర్డినేటర్ జ్యోష్న మహిళల సాధికారతకు సంబంధించిన పథకాలు, మహిళలకు లభించే రక్షణ చట్టాలు, హెల్ప్‌లైన్ నంబర్ల గురించి విద్యార్థినులకు వివరించారు. కమ్యూనిటీ ఎడ్యుకేటర్ కృష్ణ మహిళా సమస్యలతో పాటు యాంటీ డ్రగ్స్ పై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, సమాజంలో ఆరోగ్యకరమైన జీవన విధానం అవలంబించాలని సూచించారు. ఉమెన్స్ ట్రాఫిక్ ఎస్ఐ కేశవరావు మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టి, పోలీసు శాఖ అందిస్తున్న సహాయక కేంద్రాలు, షీ



టీమ్‌ల పాత్ర, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవలసిన చర్యలపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏ. మీనాక్షి మాట్లాడుతూ, "విద్యార్థినులు ఇటువంటి అవగాహన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని, సమాజంలో చైతన్యం పెంచే దిశగా ముందడుగు వేయాలి" అని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం అనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి ప్రసాద్, ఎన్ఎస్ఎస్ కోర్డినేటర్ బి. జగన్ మోహన్, అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.



## త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కె టి దొడ్డి పట్టణంలో శ్రీ కృష్ణ భగవానుడు ప్రతిమ ఊరేగింపు

కేటిదొడ్డి, ఆగస్టు23(నమస్తే ఉదయం)త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక కె టి దొడ్డి కమిటీ ఆధ్వర్యంలో శనివారం కేటిదొడ్డి మండల కేంద్రంలోగల శ్రీఆంజనేయ ఆలయం వద్ద కొలువుదీరిన శ్రీ కృష్ణుడిని 8 రోజులు పూజలు అనంతరం శనివారం ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గద్వాల మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీకృష్ణుని ప్రతిమకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక- కే టి దొడ్డి కమిటీ అధ్యక్షుడు, రేణప్పలి ప్రసాద్, రాయచూర్ శివరాజ్ ,అంజినేయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి: తహసీల్దార్ శ్రీనివాస్

కేటిదొడ్డి, ఆగస్టు23 (నమస్తే ఉదయం)విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని పెద్ద కొత్తపల్లి తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. అమవాస్య సందర్భంగా శనివారం కేటిదొడ్డి మండలం వెంకటాపురంలోని పాగుంట శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని ఆయన దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన స్వగ్రామమైన చింతలకుంటలో జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి ప్రార్థనకు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు మంచి నడవడిక కలిగి ఉం డాలని, క్రమశిక్షణతో మెలగాలని, శ్రద్ధాసక్తులతో విద్యను అభ్యసించాలని సూచించారు. విద్యా బుద్ధులు నేర్పిన పాఠశాలను ఎప్పుడు మరవొద్దు అని సూచించారు. ప్రభుత్వం ప్రభుత్వపాఠశాలల బలోపేతానికి కృషి చేస్తుందని, ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, తల్లిదండ్రులు పిల్లలకు ఇచ్చే పెద్ద ఆస్తి విద్యనే అని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏసీబీ అధికారులకు లంచం తీసుకుంటూ కట్టుబడిన సబ్ రిజిస్టర్



వనస్థలిపురం, ఆగస్టు 23(నమస్తే ఉదయం) హైదరాబాద్‌లో లంచం తీసుకుంటూ ఏసీబీ కి పట్టుబడిన సబ్ రిజిస్ట్రార్ రాజేష్, డాక్యుమెంట్ రైటర్ రమేష్ వనస్థలిపురం సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం సబ్ రిజిస్ట్రార్ రాజేశ్ ఆస్తి రిజిస్ట్రేషన్ కోసం రూ.1 లక్ష లంచం డిమాండ్ చేయగా బాధితుడు తొలి విడతగా రూ.70 వేలు ఇవ్వడానికి అంగీకరించాడు. రూ.70వేలు లంచం తీసుకుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అదే కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్ రమేష్ కూడా అదుపులోకి తీసుకున్నారు. ఏసీబీ 2 గంటల పాటు సోదాలు కొనసాగించారు. ఇతర డాక్యుమెంట్ రైటర్లు తాళాలు వేసుకొని పరారయ్యారు.



మినీ స్టేడియంలో క్రీడాలను ప్రారంబిస్తు జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కలెక్టర్

## ప్రతీ ఒక్కరు క్రీడల్లో భాగస్వామ్యం కావాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ, ఆగష్టు 23(నమస్తే ఉదయం): గ్రామీణా ప్రాంతాల యువతకు, మహిళలకు క్రీడలో ఆసక్తిని పెంచే లక్ష్యంగా ఈషా ఫౌండేషన్ గ్రామోత్సవ వేడుకలని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జిల్లా కేంద్రం లోని ధర్మకంచ మినీ స్టేడియంలో శనివారం ఈషా ఫౌండేషన్ నిర్వహించిన 17వ గ్రామోత్సవానికి కలెక్టర్ ముఖ్య అతిధి గా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామోత్సవం కార్యక్రమం గ్రామీణ ప్రాంతాలలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు అలాగే యువత, మహిళల సమగ్ర ఆరోగ్యాభివృద్ధికి, వారి జీవన విధానంలో మార్పు తీసుకురావడానికి మంచి ప్రయత్నమన్నారు. ఈశా ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న వాలీబాల్, త్రో బాల్ క్రీడా పోటీలలో గ్రామీణ ప్రాంతాలోని మహిళలు, యువత ఈ పోటీల్లో పాల్గొని జిల్లా స్థాయిలో గెలిచి, ఆ తర్వాత జాతీయస్థాయిలో కూడా గెలిచి మన జిల్లా పేరు నిలబెట్టాలన్నారు. ఈ పోటీలలో గ్రామీణ ప్రాంతాల నుండి 41 వాలీబాల్ జట్లు,20 త్రో బాల్ జట్లు, సుమారు 400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి బి వెంకట రెడ్డి, ఇంటర్నేషనల్ పారా త్రోబాల్ ప్లేయర్ కృష్ణవేణి, ఈషా ఫౌండేషన్ ప్రతినిధి స్వామి పులక, వ్యాయామ ఉపాధ్యాయులు, ఈశా ఫౌండేషన్ వాలెంటర్స్ తదితరులు పాల్గొన్నారు.



దేవరుప్పుల మండల కేంద్రం లో సురవరం సుధాకర్ రెడ్డి కి నివాళులు అర్పిస్తున్న సిపిఐ నాయకులు

## సురవరం మృతి పార్టీకి తీరని లోటు

### రైతు సంఘం జిల్లా నాయకులు బిల్లా తిరుపతి రెడ్డి

### సిపిఐ మండల కార్యదర్శి జీడీ ఎల్లయ్య

జనగామ, ఆగష్టు 23(నమస్తే ఉదయం): జిల్లా లోని దేవరుప్పుల మండల కేంద్రం లో సిపిఐ మండల కార్యదర్శి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బిల్లా తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో శనివారం సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డికి ఘన నివాళు లు అర్పించి సంతాపం తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల కోసం, కార్మికులు, కర్షకుల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి సురవరం అన్నారు. ఏఐఎస్ఎఫ్ సభ్యుడి నుండి సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగారని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నల్గొండ ఎంపీగా కొనసాగారని, నల్లగొండలో ఫ్లోరైడ్ సమస్యలను పార్లమెంట్లో గళం విప్పిన మహానీయుడు అని అన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి తుది శ్వాస ఉన్నంత వరకు పేద ప్రజల కోసం పోరాడాన్నారు. అయన ఆశయాలను ముందుకు తీసుకుపోవడమే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమం లో రైతు సంఘం జిల్లా నాయకులు బిల్లా తిరుపతిరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య, హమాలి సంఘ నాయకులు, యాదగిరి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## కోట్ల ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన మాజీ జెడ్పిటిసి, బిఆర్ఎస్ నేతలు



కొత్తకోట, ఆగస్టు 23 (నమస్తే ఉదయం) కొత్తకోట మున్సిపల్ పరిధిలోని 1వ వార్డ్ లో శ్రావణమాసం ఆఖరి శనివారం , పోడ అమావాస్య సందర్భంగా కోట్ల ఆంజనేయ స్వామి పూజలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ పూజలో మాజీ జడ్పీటీసీ పొగాకు విశ్వేశ్వర్ , మాజీ వార్డ్ మెంబర్ వేముల రాజు, మేఘారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి చీర్ల వెంకటేష్,విజయ్,నగేష్ రెడ్డి,జగదీష్ రెడ్డి మహిళా సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎస్ విధానం రద్దు చేయాలి:

### ఉపాధ్యాయ సంఘం

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 23(నమస్తే ఉదయం) సి పిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ చేయాలని ధరూర్ మండల డిప్యూటీ తాసిల్దార్ అలివేలు మంగమ్మ కు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. 2004 సెప్టెంబర్ 1 తర్వాత ఉద్యోగంలో చేరిన ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు అన్యాయంగా సిపిఎస్ విధానం కింద ఉంచబడి, పాత పెన్షన్ హక్కు నుండి వంచించబడ్డారు. ఇకపై సి పి ఎస్ రద్దు చేసి, పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి అని మేము విజ్ఞప్తి చేస్తున్నాము. 2023 డిసెంబర్ లో జరిగిన ఎన్నికల సందర్భంలో ప్రస్తుత ప్రభుత్వం 100 రోజుల్లో ఓపిఎస్ పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చినా, ఇంకా అమలు చేయలేదు. అందువల్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము వెంటనే హామీని నెరవేర్చి, పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచవలసిందిగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యులు ఆంజనేయులు, రాజేష్ మోహన్ ,ప్రవీణ్ కుమార్ ,లక్ష్మీనారాయణ, చంద్రశేఖర్, రాము, హరివంశీ, బి శ్రీకాంత్, సంతోష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం జన్మదినం సందర్భంగా కేక్ తినిపిస్తున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య

## ఘనంగా జాతీయ వరి పరిశోధనా సంస్థ (ఐ ఐ ఆర్ ఆర్) డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం జన్మదిన వేడుకలు

బుద్వేల్, ఆగస్టు 23 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధనా సంస్థ (ఐ ఐ ఆర్ ఎస్) డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం జన్మదిన వేడుకలు శనివారం ఆ సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఐ ఐ ఆర్ ఆర్ శాస్త్రవేత్తలో, ఉద్యోగుల ఆద్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య పాల్గొన్నారు. డాక్టర్ మీనాక్షి సుందరం చేత కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ, భారతదేశంలో వరి ఉత్పత్తులను పెంచి దేశానికి ఆహార భద్రత సాధించడంలో రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధన సంస్థ కృషి ఎంతోగానో ఉందన్నారు. ఆ సంస్థకు డైరెక్టర్ గా పనిచేస్తున్న డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం కృషి మరువలేనిదన్నారు.



## భవిత స్కూల్‌ను సందర్శించిన అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

జనగామ, ఆగష్టు 23(నమస్తే ఉదయం):జనగామ పట్టణంలోని సిద్దిపేట రోడ్డులో ఉన్న భవిత స్కూల్ ను విద్యాశాఖ అధికారులతో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ శనివారం సందర్శించారు. పాఠశాలకు 2 లక్షల రూపాయల తో ఆట వస్తువులను అందించగా వాటిని స్వయంగా పరిశీలించారు. అనంతరం పాఠశాలలో చేపడుతున్నలిభవిత స్కూల్ ను సందర్శించిన అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్లి జనగామ, ఆగష్టు 23(నమస్తే ఉదయం):జనగామ పట్టణంలోని సిద్దిపేట రోడ్డులో ఉన్న భవిత స్కూల్ ను విద్యాశాఖ అధికారులతో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ శనివారం సందర్శించారు. పాఠశాలకు 2 లక్షల రూపాయల తో ఆట వస్తువులను అందించగా వాటిని స్వయంగా పరిశీలించారు. అనంతరం పాఠశాలలో చేపడుతున్న ఫ్లాట్ ఫామ్ సివిల్ వర్క్స్ పరిశీలిస్తూ నాణ్యతతో చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రత్యేక వసతులు గల పాఠశాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు ఉండరాదని అందుకు అన్ని విధాలుగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట విద్యాశాఖ అధికారులు శ్రీనివాస్ ఏ డి మూర్తి సీఎం ఓ నాగరాజు జనగాం ఎంఈఓ శంకర్ రెడ్డి యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఫ్లాట్ ఫామ్ సివిల్ వర్క్స్ పరిశీలిస్తూ నాణ్యతతో చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రత్యేక వసతులు గల పాఠశాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు ఉండరాదని అందుకు అన్ని విధాలుగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట విద్యాశాఖ అధికారులు శ్రీనివాస్ ఏ డి మూర్తి సీఎం ఓ నాగరాజు జనగాం ఎంఈఓ శంకర్ రెడ్డి యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బావి గుంతలో పడి వ్యక్తి మృతి

గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 (నమస్తే ఉదయం) ప్రమాదవశాత్తు బావి గుంతలో పడి వ్యక్తి మృతి సంఘటన శుక్రవారం రాత్రి కేటిదొడ్డి మండలం మల్లాపురం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మల్లాపురంకు చెందిన కంబయ్య తన వ్యవసాయ పొలంలో గల బావి దగ్గరకు వెళ్లాడు. గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కనపడటంతో కేటిదొడ్డి పోలీసులకు సమాచారం అందించారు. బావిలో నుంచి మృతదేహాన్ని తీయగా మృతుడు గ్రామానికి చెందిన మౌలాలి (30)గా గుర్తించారు. దివ్యాంగుడైన మౌలాలి బహిర్భుమికి బయటకు వెళ్లడంతో ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందినట్లు గ్రామస్తులు అనుమానిస్తున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

# చౌడారం కేజీబీవీ లో పోక్సో చట్టంపై అవగాహన సదస్సు




చౌడారం కేజీబీవీ (బాలికల )లో పోక్స్ చట్టం పై అవగాహన సదస్సు లో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి

జనగామ, ఆగష్టు 23(నమస్తే ఉదయం):జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ చైర్మన్, ప్రధాన న్యాయమూర్తి బి ప్రతిమ ఆదేశానుసారం శనివారం జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి విక్రమ్ (ఫోక్సో ) ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్సెస్ యాక్ట్ 2012,చట్టంపై కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, చౌడారం గ్రామం జనగామ నందు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. అక్కడ ఉన్న బాలికలను ఉద్దేశిస్తూ 18 సంవత్సరాల లోపు ఉన్న బాలికలను ఎవరైనా మాటలతో గానీ, శారీరకముగా గాని, బాలికలను రోజు వెంట పడటం చేస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. చిన్న తప్పు కదా అని వదిలేస్తే బాలికలపై పెద్ద తప్పు చేసే అవకాశం ఉంది. కావున చిన్న తప్పు జరగగానే వెంటనే పాఠశాల ఉపాధ్యాయులకు లేదా తల్లిదండ్రులకు తెలియజేయాలి అని చెప్పారు.అలాగే (చైల్డ్ మ్యారేజ్) బాల్యవివాహాల గురించి కూడా విద్యార్థులకు వివరించారు. 18 సంవత్సరాల లోపల ఉన్న బాలికలు వివాహం చేసుకుంటే అది చెల్లదని, చేసుకున్న వారికి కఠినమైన శిక్ష తప్పదని ఈసందర్భంగా హెచ్చరించారు..బాలికలు కష్టపడి చదవాలని అన్నారు ఈరోజు ల్లో బాలురుల కంటే చదువు విషయంలో బాలికలే ముందంజలో ఉన్నారని. అలాగే భారత రాజ్యాంగం గురించి కూడా బాలికలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి ,సీనియర్ సివిల్ జడ్జ్ సి విక్రమ్ తో పాటు ఆ పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ డి రాణి ,పిఎల్వి లు జితేందర్, శేఖర్ పాల్గొన్నారు.

## అభివృద్ధి నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు



కూకట్‌పల్లి, ఆగస్టు 23 (నమస్తే ఉదయం) అభివృద్ధి నిర్మాణ పనులలో నాణ్యత లోపించకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీ లో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు శనివారం స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు కాలనీ లో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ వారి విజ్ఞప్తి మేరకు ఇంజనీరింగ్ అధికారులతో కలసి సమస్యలను వివరించి, త్వరితగతిన పనులను చేపట్టాలని, ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని పేర్కొన్నారు. అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని చెప్పడం జరిగిందని అన్నారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదిధుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఏఈ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బాలుడికి అండగా నిలబడి తన మనత్వాన్ని చాటుకున్న గట్టు మాజీ ఎంపీపీ జె. విజయ్ కుమార్



గట్టు, ఆగస్టు 23(నమస్తే ఉదయం)గద్వాల జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ లో గట్టు మాజీ ఎంపీపీ బంధువు (వినోద్ ) హైదరాబాద్ నుండి గద్వాలకు వచ్చుచుండగా రైల్వే స్టేషన్ లో చరణ్ 12 సంవత్సరాల బాలుడు కనిపించి అటు ఇటు తిరుగుతుండగా బాలుడుని పిలుచుకొని అడగ తనకి తల్లిదండ్రులు లేరని అనాధ పిల్లవాడినని చెప్పడం జరిగింది... ఈ విషయాన్ని వెంటనే గట్టు మాజీ ఎంపీపీ జె. విజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా వెంటనే ఆ బాలుడిని వివరాలన్నీ అడిగి తన యోగక్షేమాలు అడిగి తన కావాల్సిన బట్టలు సమకూర్చి తనతోపాటు తన స్నేహితుడైన పూడూర్ పాండు కూడా బట్టలను సమకూర్చాడు అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం తీసుకువెళ్లి అడిషనల్ కలెక్టర్ నర్సింగరావు ని సంప్రదించి వారి సమక్షంలో బాలల హక్కుల పరిరక్షణ సమితి అధికారులైన ఎన్ నరసింహ , ఎస్తార్ రాణి కి అప్పజెప్పడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ.జె విజయ్ కుమార్ మాట్లాడుతూ...సమాజంలో ఆర్థిక అసమానతలు పెరుగుతున్న నేపథ్యంలో పేదరికం అన్నది ప్రతిచోట కనబడుతుంది కనుక ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ఇలాంటి కార్యక్రమాల్ని సేవల రూపంలో కాకుండా బాధ్యతగా స్వీకరించి అందరూ ఆనందంగా ఉండే సమాజాన్ని ఆకాంక్షించాలని పిలుపునిచ్చారు.

## బతుకమ్మ కుంటలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి: కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

కూకట్‌పల్లి, ఆగస్టు 23 (నమస్తే ఉదయం)కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ వాల్మీకి నగర్ లో ఉన్న కొలను మహిళలు బతుకమ్మను వేసేందుకు వీలుగా అభివృద్ధి కొరకు శనివారం జీహెచ్ఎంసీ ఏఈ రాధాకృష్ణ, స్థానికులతో కలిసి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో స్థానికుల వినతి మేరకు బతుకమ్మ కుంటను మహిళలు బతుకమ్మలు వేయడానికి మూడు వైపులా మెట్లని ఏర్పాటు చేసి సుందరికరించాలని స్థానికులు, మహిళలు కార్పొరేటర్ సతీష్ గౌడ్ ను కోరారు. అందుకు వెంటనే స్పందించిన కార్పొరేటర్ అక్కడే ఉన్న జీహెచ్ఎంసీ ఏఈ రాధాకృష్ణను అంచనాలు తయారు చేయమని ఆదేశించారు. అదేవిధంగా రోడ్ల మరమ్మతులు కూడా చేపట్టాలని స్థానికులు కోరడంతో అతి త్వరలో రోడ్ల నిర్మాణం, మరమ్మతులు పూర్తి చేస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. ముఖ్యంగా బతుకమ్మ రోడ్డులో పారిశుధ్య నిర్వహణ పనులు చేపట్టి సమీపంలోని నాలా వద్ద మహిళలు, చిన్నారులపై భద్రతలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శివాలయం చైర్మన్ నర్సింగ్ రావు ముదిరాజ్, వరహస్వామి, డివిజన్ అధ్యక్షుడు కంచి బిక్షపతి, రాము ముదిరాజ్, రాజ్ కుమార్, చందు, మల్లికార్జున్, నాగరాజ్, ప్రవీణ్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.





# జలమండలిలో AI సాంకేతికత

**విశ్లేషణతో వేగంగా సమస్యల పరిష్కారానికి దన్ను**

**అధునాతన సాంకేతికతతో టాప్ టెన్ ఫిర్యాదుల వినియోగదారుల చిట్టాలి**

**సంవత్సరంలో 674 ట్యాంకర్ బుక్ చేసిన అపార్ట్మెంట్ వాసులు.**

**ఆకస్మికంగా అపార్ట్మెంట్ ను సందర్శించిన జలమండలి ఎండీ**

**ఇంకుడు గుంతల ప్రాముఖ్యం స్థానికులకు వివరించిన అశోక్ రెడ్డి**

**శాశ్వత పరిష్కారం కోసం.. సత్వర చర్యలు**

ఖైరతాబాద్, ఆగస్టు 23(నమస్తే ఉదయం) తాగునీటి సరఫరా, మురుగునీటి నిర్వహణ, అధునాతన సాంకేతికత వినియోగంలో దేశంలో ఇతర బోర్డుల కంటే ఉన్నతంగా ఉన్న జలమండలి.. ఇప్పుడు వినియోగదారుల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించడానికి %ూ×% అనే అధునాతన సాంకేతికతను వినియోగిస్తోంది.జలమండలి గత సంవత్సర కాలంలో మెట్రో కస్టమర్ కేర్(ఎంసీసీ)లో నమోదు అయినా ఫిర్యాదులను %ూ×% ద్వారా కొన్ని రోజులగా ఐటీ విభాగపు అధికారులు విశ్లేషిస్తున్నారు.గత సంవత్సర కాలంలో ఎంసీసీలో నమోదైన ఫిర్యాదులను, ట్యాంకర్ బుకింగ్ వివరాలను %ూ×% సాంకేతికత సాయంతో గత కొన్ని రోజులుగా విశ్లేషిస్తున్నారు. ఈ విశ్లేషణలో ఏయే సమస్యలపై ఎక్కువగా ఫిర్యాదులు అందుతున్నాయో, ఏయే ప్రాంతాల నుంచి అధిక ఫిర్యాదులు, తరుచూ నమోదవుతున్న ఫిర్యాదులను వివిధ కోణాల్లో విశ్లేషిస్తున్నారు.అలాగే, గత సంవత్సర కాలంగా ట్యాంకర్ బుకింగ్ ల వివరాలతో ఏయే డివిజన్ లో అత్యధికంగా బుకింగ్ లు అవుతున్నాయో, ఏయే ప్రాంతాలతో పాటు అత్యధికంగా ట్యాంకర్ లను బుక్ చేసిన వినియోగదారుల వివరాలను సైతం, %ూ×% సాంకేతికతతో విశ్లేషించారు. కాగా గత సెప్టెంబరు 1 నుంచి.. ఇప్పటివరకు 6 లక్షల 50 వేలకు పైగా వివిధ సమస్యలపై ఫిర్యాదులు జలమండలి కస్టమర్ కేర్ కు అందగా, 12 లక్షలపైగా వాటర్ ట్యాంకర్ లను వినియోగదారులు బుక్ చేసుకున్నారు.ఈ ప్రాంతంలో గత వేసవిలో అత్యధిక ట్యాంకర్ బుకింగ్స్ నమోదు అయినట్టు %ూ×% సాంకేతికత ద్వారా గుర్తించారు. అలాగే జలమండలి మొత్తం ఓ ఆర్ ఆర్ పరిధిలోని కీలక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించడం ప్రారంభించింది. ఈ వివరాలతో.. అత్యధికంగా ట్యాంకర్ బుక్ చేసిన టాప్ 10 వినియోగదారులను %ూ×% సాయంతో గుర్తించారు. అందులో అత్యధికంగా ట్యాంకర్ బుక్ చేసిన ప్రాంతాలలో ప్రగతినగర్ లోని సౌతన్ రెసిడెన్సీ అపార్ట్మెంట్ గత సంవత్సరంలో 674 ట్యాంకర్ లను బుక్ చేసినట్టు తేల్చారు.ఈ నేపథ్యంలో ప్రగతీనగర్ లో నీటి సరఫరా, అత్యధిక ట్యాంకర్ బుకింగ్ వివరాలతో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అధికారులతో కలిసి, సమస్యాత్మక ప్రాంతాలను స్థానికులతో పర్యటించారు. ఈ ప్రాంతాల్లో గతంలో మున్సిపాలిటీలో ఉన్నప్పుడు 15 రోజులకోసారి నీటి సరఫరా ఉండేదని, తరువాత జలమండలి చొరవతో పైపు లైన్లు మంజూరు చేయడంతో.. వారానికి ఒకసారి మంచి నీరు సరఫరా జరిగిందని స్థానికులు ఎండీకి చెప్పారు. అలాగే రెండు నెలల రెండు రోజులకు ఒక సారి తాగునీటి సరఫరా అవుతోందని.. అలాగే, రోజు విడిచి రోజు నీటి సరఫరా అందేలాగా స్థానికులు జలమండలి ఎండీకి విన్నవించుకున్నారు. అందుకే ఎండీ రోజు విడిచి రోజు నీటి సరఫరా చేపట్టవలసిన పనులను అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ప్రగతినగర్ సంపుకు ప్రత్యేక ఫీడర్ మెయిన్ అభివృద్ధి చేస్తే ఈ సమస్య తీరిపోతుందని, దానికి రూ.3 కోట్లు వ్యయం అవుతుందని అధికారులు ఎండీకి వివరించారు. దానికి వెంటనే ప్రతిపాదనలను పరిశీలించిన ఎండీ, వెంటనే పనులు చేపట్టాలని ఆమోద ముద్ర వేశారు.ఈ ప్రగతినగర్ ఎత్తైన ప్రాంతాల్లో ఉండటం, భూగర్భంలో ఎక్కువగా రాళ్లు కూడి ఉండటంతో.. బోర్లు సఫలం కాక, సఫలమైన వేసవిలో అంటడిగి పోవడంతో.. ఈ ప్రాంతవాసులు త్రాగునీరుకోసం జలమండలిపై అధారపడుతున్నట్లు గుర్తించారు. వీటితోపాటు వందకు పైగా గృహ సముదాయాలకు ఇంకుడు గుంతలు లేకపోవడంతో జలమండలి ట్యాంకర్ల మీద వేసవిలో ఆధారపడుతున్నట్లు విశేషించారు.ఈ నేపథ్యంలో ఆరు వందలకు పైగా వాటర్ ట్యాంకర్ లను బుక్ చేసిన అపార్టుమెంటును అధికారులతో కలిసి సందర్శించారు. అపార్టుమెంటు ప్రాంగణంలో పాడైన బోర్ వెల్ ను గుర్తించిన ఎండీ వాటిని పునరుద్ధరించడానికి చర్యలు తీసుకోవాలని అపార్టుమెంటు వాసులకు సూచించారు. అలాగే, విశాలమైన అపార్టుమెంటు ఆవరణలో కొన్ని ఇంజెక్షన్ బోర్లు ఏర్పాటు చేసుకుంటే భూగర్భ జలాలు పెరిగి ఆవరణలోని బోరు పనిచేసే అవకాశం ఉంటుందని, తద్వారా వచ్చే వేసవిలో ట్యాంకర్ బుక్ చేసే అవసరం రాదని ఈ సందర్భంగా ఎండీ వివరించారు. దానికి అవసరమైన సాంకేతిక సహాయం జలమండలి స్థానిక అధికారులు అందజేస్తారని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీజీఎం ఆనంద్ నాయక్, జీఎం సుబ్బారాయుడు, డీజీఎం చంద్ర మోహన్, మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బీచుపల్లి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న కొత్తకోట యోగా టీం ప్రతినిధులు



కొత్తకోట, ఆగస్టు 23 (నమస్తే ఉదయం) కొత్తకోట యోగా టీం సభ్యులు శ్రీ బీచుపల్లి ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. శనివారం శ్రావణ చివరివారం సందర్భంగా కొత్తకోట వందేమాతరం యోగా టీం నది స్థానం చేసి బీచుపల్లి లో శ్రీ ఆంజనేయ స్వామిని వందేమాతరం యోగా టీం సభ్యులం దర్శించుకున్నారు.



## అష్టవర్ణాలు - అష్టపద్మాలతో వైభవంగా అష్టలక్ష్మి మహా పూజ

కొత్తకోట, ఆగస్టు 23(నమస్తే ఉదయం) కొత్తకోట పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో గత నెల రోజులుగా శ్రావణమాసం పురస్కరించుకొని ప్రతీ శుక్రవారం నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాలలో భాగంగా శ్రావణమాసం చివరి రోజు శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భీమా చంద్రకాంత్ ఆధ్వర్యంలో అష్ట వరసిద్ధి - అష్టదళ - అష్టలక్ష్మి పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస మూర్తి ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయ ప్రాంగణంలో ఎనమిది మండపాలను ఏర్పాటు అట్టి మండపాలను ఎనిమిది వర్ణాలతో అలంకరించి ఆదిలక్ష్మి , దాన్యలక్ష్మి , ధైర్యలక్ష్మి , గజలక్ష్మి , సంతానలక్ష్మి , విజయలక్ష్మి , విద్యాలక్ష్మి , ధనలక్ష్మి , అవతారములలో అమ్మావార్లను ఏర్పాటు చేసుకుని ఎనమిది మండపాలలో ఎనమిది వర్ణాల చీరలు ధరించిన మహిళలు కూర్చొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు తదనంతరం ఇటీవల వనపర్తి జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలిగా ఎన్నికైన బీమా ప్రసన్నలక్ష్మి,వనపర్తి జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులుగా ఎన్నికైన బీమా బాలకృష్ణ గార్లను ఆర్యవైశ్య సంఘం తరపున శాలువాలు , పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు భీమా ప్రభాకర్ ,కార్యదర్శి శ్రీనివాసులు , యువజన సంఘం అధ్యక్షులు శంకర్ , మరియు పట్టణ మహిళలు బీమా భారతి , పార్వతి , శాంత, విజయలక్ష్మి , శోభారాణి , చంద్రకళ , రాధిక , అనిత , స్వప్న , ఇందిర తదితరులు పాల్గొన్నారు.



తాసిల్దార్ కు వినతి పత్రం అందజేస్తున్న ఐటిఐ కళాశాల యాజమాన్యం ప్రతినిధులు

## శ్రీ వెంకటేశ్వర ఐటిఐ ఆస్తులను కాపాడాలి

### మండల తహశీల్దార్ కు వినతి పత్రం అందజేసిన ప్రతినిధులు

కొత్తకోట, ఆగస్టు23(నమస్తే ఉదయం) కొత్తకోట పట్టణంలో శ్రీ వెంకటేశ్వర ఐటిఐ ఇన్స్టిట్యూట్ స్థలాన్ని కాపాడాలని మండల తాసిల్దార్ కు విద్యా కమిటీ ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం మండల తాసిల్దార్ వెంకటేశ్వర్లు ను కలిసి విద్యా కమిటీ అని 1990 సంవత్సరంలో పొగాకు అయ్యప్ప , రావుల రవీంద్రనాథ్ రెడ్డి లు ఐటిఐ కళాశాలను ఏర్పాటు చేశారని వివరించారు. కొత్తకోట శివారులో 443 సర్వే నెంబర్ లో 5 ఎకరాల 06 గుంటల స్థలాన్ని కొనుగోలు చేసి భూమిని బాలకిషన్ రావు దగ్గర కొనుగోలు చేయగా వారికి అదే సర్వే నంబర్ 443 లోనే ఉన్నట్లు రికార్డులు చూపిస్తున్నాయని ఇతర భూమిని కొంత భాగం వీవర్స్ కాలనీకి, అదే సర్వే నంబర్ లో వారికి గల పూర్తి భూమిని కూడ ఇతరులకు విక్రయించారు . ఆ సమయంలో వీవర్స్ కాలనీ వారు పట్టా మార్చుకోనందు వల్ల రికార్డుల్లో అమ్మకం దారుల ఆస్తి దస్త్రాలలో అలాగే ఉండిపోయింది. ఆస్తిని దత్తత వారసులు ఐటీఐ కి కేటాయించిన స్థలంలోకి అక్రమ చొరబాటుకు ప్రయత్నిస్తున్నారని వివరించారు. రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పూర్వపు విక్రయ దస్తవేజులు పరిశీలంచి సదరు వ్యక్తిపై ఉన్న రికార్డును తొలగించి ఐటిఐ ఆస్తులను కాపాడాలని మండల తహసిల్దార్ వెంకటేశ్వర్లు ను కోరారు. తాసిల్దార్ ను కలిసిన వారిలో ఐటిఐ విద్యా కమిటీ చైర్మన్ విశ్వనాథం గంగాధర్ ,ఇతర కమిటీ సభ్యులు బోయేజ్ , పొగాకు విష్వేశ్వర్ , పాపయ్యగారి కృష్ణారెడ్డి , వేముల శ్రీనివాస్ రెడ్డి , గుండ్రాతి వామన్ గౌడ్ , బీసం చెన్నకేషవ రెడ్డి , భరత్ భూషణ్ , సుభాష్ , ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి , దాబా శ్రీనివాస్ రెడ్డి , అయ్యన్న , మిషేక్ , ప్రేమదానం , లింగేశ్వర్ , అడ్వకెట్ యాదగిరి , చక్రవర్తి గౌడ్ , అడ్వికెట్ రాములు యాదవ్ , పెంటన్న యాదవ్ , అబ్దుల్ గఫార్ తదితరులు ఉన్నారు.

## ఎన్టీఆర్ నగర్ కాలనీలో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



కూకట్‌పల్లి, ఆగస్టు 23 (నమస్తే ఉదయం)ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ చాలిస్ మకాన్ కాలనీ లో డ్రైనేజీ పొంగి వరద నీరు రోడ్డుపై ప్రవహిస్తూ ఇబ్బందిగా ఉందని కాలనీ వాసులు సమస్యను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా శనివారం కార్పొరేటర్ కాలనీ లో పాదయాత్ర చేసి సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ లో డ్రైనేజీ నుండి నీరు పొంగి రోడ్లపై ప్రవహిస్తూ సమస్యగా ఉందని అన్నారు. వరద నీరును వెంటనే క్లియర్ చేసి సమస్యను పరిష్కరించాలని జల మండలి అధికారులకు సూచించారు. నివాసాలు పెరగడంతో గతంలో నిర్మించిన చిన్న డ్రైనేజీ లైన్ నిత్యం నిండిపోయి సమస్య ఏర్పడుతుంది కాబట్టి పెద్ద డ్రైనేజీ లైన్ నిర్మాణం కొరకు ఎస్టిమేషన్ వేసి ఇవ్వాలని అధికారులకు తెలియచేసారు. పెద్ద డ్రైనేజీ లైన్ నిర్మిస్తే వరద నీరు రోడ్లపైకి లేదా ఇండ్లలోకి చేరకుండా ఉంటూ, డ్రైనేజీ పొంగే సమస్యకు శాశ్వత పరిష్కారం అవ్వుతుందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు కురవడంతో కాలనీలలో వరద నీరు రోడ్లపై ప్రవహిస్తూ సమస్యలు వస్తున్నాయని, వాటిని కూడా జిహెచ్ఎంసి, మాన్ సున్, హైడ్రా సిబ్బంది సకాలంలో స్పందించి వెంటనే పరిష్కరిస్తున్నారని అన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు కలిగిన,(ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ, మంచి నీటి) వంటి సమస్య లు ఎదురైన, వెంటనే సంబంధిత అధికారులకు గాని, మాకు గాని, మా కార్యాలయంకు గాని సంప్రదించాలని తెలియచేసారు. అదేవిధంగా వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, జిహెచ్ఎంసి అధికారులు, మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండ చూడలని తెలియచేసారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, మల్లేష్, ప్రభాకర్, వాలి నాగేశ్వరరావు, భిక్షపతి, మల్లేష్, మధులత, నస్రీన్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733